


# 96వ కీర్తన

**కీర్తనీయుడైన దేవునికి మహిమ కలుగును గాక !**

**96 వ కీర్తనను గూర్చిన ప్రత్యేకత చాలా మందికి తెలియదు. ఈ రోజు ఈ కీర్తన యొక్క ప్రత్యేకత మనం నేర్చుకుంటే అవి లెంట్ లో పాటించవచ్చు.**

1. **క్రొత్త కీర్తన పాడుడి: కీర్తన 96:1**

   **యెహోవా మీద క్రొత్త కీర్తన పాడుడి** సర్వభూజనులారా, యెహోవా మీద పాడుడి.

- **ఎవరు పాటలు పాడుతారు ? యెహోవా విమోచించిన వారు పాటలు పాడుతారు:**

  **యెషయా 35:9** అక్కడ సింహముండదు క్రూరజంతువులు దాని ఎక్కవు, అవి అక్కడ కనబడవు విమోచింపబడినవారే అక్కడ నడచుదురు **యెహోవా విమోచించినవారు పాటలుపాడుచు తిరిగి సీయోనునకు వచ్చెదరు.**

- **పాటలు ఆత్మ సంబంధమైనవిగా ఉండాలి :**

  **ఎఫెసి 5:19** ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను **ఆత్మసంబంధమైన పాటలతోను** హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు,

- **ఆత్మతో పాటలు పాడాలి : 1 కొరింథీ 14:15** కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; **ఆత్మతో పాడుదును**, మనస్సుతోను పాడుదును.

- **మనస్సుతో పాటలు పాడాలి : 1 కొరింథీ 14:15** కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, **మనస్సుతోను పాడుదును.**

- **హృదయముతో పాటలు పాడాలి : ఎఫెసి 5:19** ఒకనినొకడు కీర్తనల తోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, **మీ హృదయములలో ప్రభువునుగూర్చి పాడుచు కీర్తించుచు,**

2. **ఆయన నామమును స్తుతించుడి: కీర్తన 96:2**

   యెహోవామీద పాడుడి, **ఆయన నామమును స్తుతించుడి**. అనుదినము ఆయన రక్షణ సువార్తను ప్రకటించుడి.

3. **రక్షణ సువార్తను ప్రకటించుడి : కీర్తన 96:2**

   యెహోవామీద పాడుడి, ఆయన నామమును స్తుతించుడి. అనుదినము **ఆయన రక్షణ సువార్తను ప్రకటించుడి.**

A. **ప్రకటించుటకు యెహోవాయే నన్ను పంపియున్నాడు: (ఏమి ప్రకటించుటకు ?)**

   **యిర్మీయా 26:12** అప్పుడు యిర్మీయా అధిపతులందరితోను జనులందరితోను ఈ మాట చెప్పెను ఈ మందిరమునకు విరోధముగాను ఈ పట్టణమునకు విరోధముగాను మీరు వినిన **మాటలన్నిటిని ప్రకటించుటకు యెహోవాయే నన్ను పంపియున్నాడు.**




- ✓ **యెహోవా నామమును : నిర్గమ 33:19** ఆయన నా మంచితనమంతయు నీ యెదుట కనుపరచెదను; **యెహోవా అను నామమును నీ యెదుట ప్రకటించెదను.** నేను కరుణించువాని కరుణించెదను , ఎవనియందు కనికరపడెదనో వానియందు కనికరపడెదననెను.
- ✓ **ధర్మ శాస్త్రమును : ద్వితీ 1:5** యొర్దాను ఇవతలనున్న మోయాబు దేశమున మోషే యీ **ధర్మశాస్త్రమును ప్రకటింప మొదలుపెట్టి** ఇట్లనెను
- ✓ **యెహోవా నీతి క్రియలను : న్యాయాధి 5:11** విలుకాండ్ర ధ్వనికి దూరముగా నుండువారు నీళ్లు చేదుకొను స్థలములలో నుండువారు యెహోవా నీతి క్రియలను ప్రకటించెదరు ఇశ్రాయేలీయుల గ్రామములో ఆయన జరిగించు **నీతి క్రియలను వారు ప్రకటించెదరు**. వినుటకై యెహోవా జనులు ద్వారములలో కూడుదురు.
- ✓ **ఉపవాసము ఉండుడని : ఎజ్రా 8:21** అప్పుడు దేవుని సన్నిధిని మమ్మును మేము దుఃఖపరచుకొని మాకును మా చిన్న వారికిని మా ఆస్తికిని శుభ ప్రయాణము కలుగునట్లుగా ఆయనను వేడుకొనుటకు అహవా నదిదగ్గర **ఉపవాసముండుడని ప్రకటించితిని.**
- ✓ **న్యాయమును : కీర్తన 37:30** నీతిమంతుల నోరు జ్ఞానమునుగూర్చి వచించును వారి **నాలుక న్యాయమును ప్రకటించును.**
- ✓ **నీతి సువార్తను : కీర్తన 40:9** నా పెదవులు మూసికొనక మహాసమాజములో **నీతి సువార్తను నేను ప్రకటించియున్నానని** నేనంటిని యెహోవా, అది నీకు తెలిసేయున్నది.
- ✓ **ఆయన కార్యములను : కీర్తన 107:22** వారు కృతజ్ఞతార్పణలు చెల్లించుదురు గాక ఉత్సాహధ్వనితో **ఆయన కార్యములను ప్రకటించుదురు గాక.**
- ✓ **నీ మహా దయాళుత్వమును : కీర్తన 145:7** **నీ మహా దయాళుత్వమును గూర్చిన కీర్తిని వారు ప్రకటించెదరు.** నీ నీతిని గూర్చి వారు గానము చేసెదరు.
- ✓ **ప్రతిదండన దినమును : యెషయా 61:2,3** యెహోవా హితవత్సరమును మన **దేవుని ప్రతిదండన దినమును ప్రకటించుటకును** దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకును సీయోనులో దుఃఖించువారికి ఉల్లాస వస్త్రములు ధరింపజేయుటకును బూడిదెకు ప్రతిగా పూదండను దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమును భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతివస్త్రమును వారికిచ్చుటకును ఆయన నన్ను పంపియున్నాడు. యెహోవా తన్ను మహిమపరచుకొనునట్లు నీతి అను మస్తకివృక్షములనియు యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరు పెట్టబడును.




- **మహా కనికరమును : యెషయా 63:7** యెహోవా మనకు చేసిన వాటన్నిటిని బట్టి యెహోవా కృపాతిశయమును యెహోవా స్తోత్రములను గానము చేతును. తన వాత్సల్యమును బట్టియు కృపాబాహుళ్యమును బట్టియు ఇశ్రాయేలు యొక్క వంశస్థులకు **ఆయన చూపిన మహాకనికరమును నేను ప్రకటన చేసెదను.**

- **దుర్గతి కలుగునని : యోనా 1:2** నీనెవె పట్టణస్థుల దోషము నా దృష్టికి ఘోరమాయెను గనుక నీవు లేచి నీనెవె మహా పట్టణమునకు పోయి దానికి **దుర్గతి కలుగునని ప్రకటింపుము.**
- **నాశనమగునని : యోనా 3:4** యోనా ఆ పట్టణములో ఒక దిన ప్రయాణ మంతదూరము సంచరించుచు ఇక నలువది దినములకు **నీనెవె పట్టణము నాశనమగునని ప్రకటనచేయగా**
- **సువార్త : మార్కు 16:15** మరియు మీరు **సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.**
- **పునరుత్థానమును : అపో.కా 4:2** వారు ప్రజలకు బోధించుటయు, యేసునుబట్టి మృతులలో నుండి **పునరుత్థానము కలుగునని ప్రకటించుటయు** చూచి కలవరపడి వారిమీదికివచ్చి
- **యేసు దేవుని కుమారుడని : అపో.కా 9:20** వెంటనే సమాజమందిరములలో యేసే **దేవుని కుమారుడని ఆయనను గూర్చి ప్రకటించుచు వచ్చెను.**
- **దేవుని రాజ్యమును : అపో.కా 28:31** ఏ ఆటంకమును లేక పూర్ణ ధైర్యముతో **దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు,** ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన సంగతులు బోధించుచు ఉండెను.
- **సిలువ వేయబడిన క్రీస్తును : 1 కొరింథీ 1:23** అయితే మేము **సిలువవేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము.**
- **యేసు ప్రభువని : 2 కొరింథీ 4:6** గనుక మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుటలేదు గాని, **క్రీస్తుయేసును గూర్చి ఆయన ప్రభువనియు,** మమ్మును గూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.
- **సమాధాన సువార్తను : ఎఫెసి 2:17** మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని **సమాధాన సువార్తను ప్రకటించెను.**
- **క్రీస్తు ఐశ్వర్యమును : ఎఫెసి 3:8 -11** దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి, శోధింపశక్యము కాని **క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును,** సమస్తమును సృష్టించిన దేవునియందు పూర్వకాలమునుండి మరుగైయున్న ఆ మర్మమును గూర్చిన యేర్పాటు ఎట్టిదో అందరికిని తేటపరచుటకును పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను.




✓ **యేసే రక్షకుడని : 1 తిమోతి 3:16** నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది. ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను.ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పునొందెను దేవదూతలకు కనబడెను. **రక్షకుడని జనములలో ప్రకటింపబడెను.** లోకమందు నమ్మబడెను ఆరోహణుడై తేజోమయుడయ్యెను.

✓ **ఏయే సమయాల్లో ప్రకటించాలి :**

**2 తిమోతి 4:2** **వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము;** సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధి చెప్పుము.

**4. ప్రచురించుడి : ఆయన మహిమను – ఆయన ఆశ్చర్య కార్యములను - కీర్తన 96:3**

అన్యజనులలో **ఆయన మహిమను ప్రచురించుడి సమస్త జనములలో ఆయన ఆశ్చర్యకార్యములను ప్రచురించుడి**

❖ **నామమును : నిర్గమ 9:16** నా బలమును నీకు చూపునట్లును, భూలోకమందంతట **నా నామమును ప్రచురము చేయునట్లును** ఇందుకే నేను నిన్ను నియమించితిని.

❖ **క్రియలను : కీర్తన 9:11** సీయోను వాసియైన యెహోవాను కీర్తించుడి. **ఆయన క్రియలను ప్రజలలో ప్రచురము చేయుడి.**

❖ **చేతి పనిని : కీర్తన 19:1** ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము **ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది.**

❖ **స్తుతిని : కీర్తన 51:15** ప్రభువా, **నా నోరు నీ స్తుతిని ప్రచురపరచునట్లు** నా పెదవులను తెరువుము.

❖ **కీర్తిని : కీర్తన 79:13** అప్పుడు నీ ప్రజలమును నీ మంద గొర్రెలమునైన మేము సదాకాలము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదము తరతరముల వరకు **నీ కీర్తిని ప్రచురపరచెదము.**

❖ **న్యాయ విధులను : మత్తయి 12:18** ఇదిగో ఈయన నా సేవకుడు ఈయనను నేను ఏర్పరచుకొంటిని ఈయన నా ప్రాణమున కిష్టుడైన నా ప్రియుడు ఈయనమీద నా ఆత్మ నుంచెదను **ఈయన అన్యజనులకు న్యాయవిధిని ప్రచురము చేయును.**

❖ **చెప్పబడిన మాటలు : లూకా 2:17** వారు చూచి, యీ శిశువునుగూర్చి తమతో **చెప్పబడిన మాటలు ప్రచురము చేసిరి.**

❖ **రక్షణ మార్గము : అపో.కా 16:17** ఆమె పౌలును మమ్మును వెంబడించి ఈ మనుష్యులు సర్వోన్నతుడైన దేవుని దాసులు; వీరు మీకు **రక్షణ మార్గము ప్రచురించువారై యున్నారని** కేకలువేసి చెప్పెను.




❖ **యేసే క్రీస్తని :** **అపో. కా 17:3** నేను మీకు ప్రచురము చేయు **యేసే క్రీస్తయి యున్నాడనియు** లేఖనములలో నుండి దృష్టాంతములనెత్తి విప్పి చెప్పుచు, వారితో మూడు విశ్రాంతి దినములు తర్కించుచుండెను.

❖ **విశ్వాసము :** **రోమా 1:8** మీ **విశ్వాసము సర్వలోకమున ప్రచురము చేయబడుచుండుటను** బట్టి, మొదట మీ యందరి నిమిత్తము యేసు క్రీస్తుద్వారా నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నాను.

❖ **సువార్త :** **1 కొరింథీ 9:14** ఆలాగున **సువార్త ప్రచురించువారు సువార్త వలన జీవింపవలెనని ప్రభువు నియమించియున్నాడు.**

❖ **మరణము :** **1 కొరింథీ 11:26** మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చు వరకు **ఆయన మరణమును ప్రచురించుదురు.**

❖ **గుణాతిశయములను :** **1 పేతురు 2:9** అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని **గుణాతిశయములను ప్రచురము చేయు** నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు.

**5. చెల్లించుడి : మహిమ బలములు - కీర్తన 96:7**

జనముల కుటుంబములారా, యెహోవాకు చెల్లించుడి. **మహిమబలములు యెహోవాకు చెల్లించుడి.**

**a. నామమునకు తగిన మహిమ - కీర్తన 96:8**

**యెహోవా నామమునకు తగిన మహిమ ఆయనకు చెల్లించుడి.** నైవేద్యము తీసికొని ఆయన ఆవరణములలోనికి రండి.

**6. తీసుకొని రండి : నైవేద్యము - కీర్తన 96:8**

యెహోవా నామమునకు తగిన మహిమ ఆయనకు చెల్లించుడి **నైవేద్యము తీసికొని ఆయన ఆవరణములలోనికి రండి.**

**మలాకీ 3:3,4** వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్లు కూర్చునియుండును. లేవీయులు నీతిని అనుసరించి యెహోవాకు నైవేద్యములు చేయునట్లు వెండి బంగారములను నిర్మలము చేయురీతిని ఆయన వారిని నిర్మలులను చేయును. అప్పుడు మునుపటి దినములలో ఉండినట్లును, పూర్వపు సంవత్సరములలో ఉండినట్లును, యూదావారును యెరూషలేము నివాసులును చేయు **నైవేద్యములు యెహోవాకు ఇంపుగా ఉండును.**

**కీర్తన 141:2** నా ప్రార్థన ధూపమువలెను నేను చేతులెత్తుట **సాయంకాల నైవేద్యమువలెను నీ దృష్టికి అంగీకారములగును గాక.**

**జెఫన్యా 3:9,10** అప్పుడు జనులందరు యెహోవా నామమును బట్టి యేకమనస్కులై ఆయనను సేవించునట్లు నేను వారికి పవిత్రమైన పెదవుల నిచ్చెదను. చెదరిపోయినవారై నాకు ప్రార్థనచేయు నా జనులు కూషుదేశపు నదుల అవతల నుండి **నాకు నైవేద్యముగా తీసికొని రాబడుదురు.**

**I. ఏమి తీసుకురాకూడదు?**

**a. పడుపు సొమ్ము తేకూడదు :**

ద్వితీ 23:18 పడుపు సొమ్మునే గాని, కుక్క విలువనే గాని, మ్రొక్కుబడిగా నీ దేవుడైన యెహోవా యింటికి తేకూడదు. ఏలయనగా ఆ రెండును నీ దేవు డైన యెహోవాకు హేయములు.

**7. నమస్కారము చేయుడి : యెహోవాకు - కీర్తన 96:9**

పరిశుద్ధాలంకారములు ధరించుకొని యెహోవాకు నమస్కారముచేయుడి. సర్వభూజనులారా, ఆయన సన్నిధిని వణకుడి.

**i. తలవంచుకొని నమస్కారము చేసి :**

నిర్గమ 34:8 అందుకు మోషే త్వరపడి నేలవరకు తలవంచుకొని నమస్కారముచేసి.

**ii. సాగిలపడి నమస్కారము చేసి :**

యెహోను 5:14 అతడుకాదు, యెహోవా సేనాధిపతిగా నేను వచ్చి యున్నాననెను. యెహోషువ నేలమట్టుకు సాగిలపడి నమస్కారము చేసినా యేలినవాడు తన దాసునికి సెలవిచ్చునదేమని అడిగెను.

**iii. సర్వ లోకము నీకు నమస్కరించి నిన్ను కీర్తించును :**

కీర్తన 66:4 సర్వలోకము నీకు నమస్కరించి నిన్ను కీర్తించును. నీ నామమును బట్టి నిన్ను కీర్తించును.

**iv. సకల దేవతలు ఆయనకు నమస్కారము చేయును:**

కీర్తన 97:7 వ్యర్థ విగ్రహములనుబట్టి అతిశయపడుచు చెక్కిన ప్రతిమలను పూజించువారందరు సిగ్గుపడుదురు సకల దేవతలు ఆయనకు నమస్కారము చేయును.

**v. వేరొక దేవునికి నమస్కారము చేయవద్దు :**

నిర్గమ 34:14 ఏలయనగా వేరొక దేవునికి నమస్కారము చేయవద్దు, ఆయన నామము రోషము గల యెహోవా; ఆయన రోషము గల దేవుడు.

**8. వణకుడి : ఆయన సన్నిధిని - కీర్తన 96:9**

పరిశుద్ధాలంకారములు ధరించుకొని యెహోవాకు నమస్కారముచేయుడి. సర్వభూజనులారా, ఆయన సన్నిధిని వణకుడి.

**a.** యెషయా 66:2 అవన్నియు నా హస్తకృత్యములు అవి నావలన కలిగినవని యెహోవా సెలవిచ్చు చున్నాడు. ఎవడు దీనుడై నలిగిన హృదయముగలవాడై నా మాట విని వణకుచుండునో వానినే నేను దృష్టించుచున్నాను.

**b.** యిర్మీయా 5:22 సముద్రము దాటలేకుండునట్లును, దాని తరంగము లెంత పొర్లినను అవి ప్రబలలేకయు, ఎంత ఘోషించినను దాని దాటలేకయు ఉండునట్లును నిత్య నిర్ణయముచేత దానికి ఇసుకను సరిహద్దుగా నియమించిన నాకు మీరు భయపడరా? నా సన్నిధిని వణకరా? ఇదే యెహోవా వాక్కు.

c. **యెహెజ్కేలు 38:20** సముద్రపు చేపలును ఆకాశపక్షులును భూజంతువులును భూమిమీద ప్రాకు పురుగులన్నియు భూమిమీదనుండు నరులందరును నాకు భయపడి వణకుదురు, పర్వతములు నాశనమగును, కొండపేటులు పడును, గోడలన్నియు నేలపడును.

d. **మత్తయి 27:51** అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను; భూమి వణకెను; బండలు బద్దలాయెను;

e. **ఎఫెసి 6:5** దాసులారా, యథార్థమైన హృదయముగలవారై భయముతోను వణకుతోను క్రీస్తునకువలె, శరీర విషయమై మీ యజమానులైనవారికి విధేయులై యుండుడి.

f. **యాకోబు 2:19** దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. ఆలాగునమ్ముట మంచిదే దయ్యములును నమ్మి వణకుచున్నవి.

**9. ప్రకటించుడి : ఈ వార్తను - కీర్తన 96:10**

యెహోవా రాజ్యము చేయుచున్నాడు లోకము కదలకుండ స్థిరపరచబడియున్నది న్యాయమునుబట్టి ఆయన జనములను పరిపాలన చేయును.ఈ వార్తను అన్యజనులలో ప్రకటించుడి.

➢ **సువార్త ప్రకటించుటకు ఆయన నన్ను పంపెను.**

**1 కొరింథీ 1:17** బాప్తిస్మమిచ్చుటకు క్రీస్తు నన్ను పంపలేదు. గాని, క్రీస్తు యొక్క సిలువ వ్యర్థముకాకుండునట్లు, వాక్చాతుర్యము లేకుండ సువార్త ప్రకటించుటకే ఆయన నన్ను పంపెను.

➢ **ఎక్కడెక్కడ ప్రకటించాలి :**

a. **గ్రామములో : మార్కు 1:38** ఆయన ఇతర సమీప గ్రామములలోను నేను ప్రకటించునట్లు వెళ్లుదము రండి; యిందునిమిత్తమే గదా నేను బయలుదేరి వచ్చితినని వారితో చెప్పెను.

b. **పట్టణములో : లూకా 4:43** ఆయన నేనితర పట్టణములలోను దేవుని రాజ్యసువార్తను ప్రకటింపవలెను; ఇందునిమిత్తమే నేను పంపబడితినని వారితో చెప్పెను.

c. **సంత వీధులలో : మార్కు 6:56** గ్రామముల లోను పట్టణములలోను పల్లెటూళ్లలోను ఆయన యెక్కడెక్కడ ప్రవేశించెనో అక్కడి జనులు రోగులను సంత వీధులలో ఉంచి, వారిని ఆయన వస్త్రపుచెంగుమాత్రము ముట్టనిమ్మని ఆయనను వేడుకొనుచుండిరి. ఆయనను ముట్టిన వారందరు స్వస్థతనొందిరి.




d. **సందులలోనికి : లూకా 14:21** అప్పుడా దాసుడు తిరిగి వచ్చి యీ మాటలు తన యజమానునికి తెలియజేయగా, ఆ యింటి యజమానుడు కోపపడి నీవు త్వరగా పట్టణపు వీధులలోనికిని **సందులలోనికిని వెళ్లి,** బీదలను అంగహీనులను కుంటి వారిని గ్రుడ్డి వారిని ఇక్కడికి తోడుకొనిరమ్మని ఆ దాసునితో చెప్పెను.

e. **రాజ మార్గములలో : మత్తయి 22:9** గనుక **రాజమార్గములకు పోయి** మీకు కనబడు వారినందరిని పెండ్లి విందుకు పిలువుడని తన దాసులతో చెప్పెను.

f. **సమాజ మందిరములలో : మార్కు 1:39** ఆయన గలిలయయందంతట వారి **సమాజమందిరములలో ప్రకటించుచు,** దయ్యములను వెళ్లగొట్టుచు నుండెను.

g. **ఇశ్రాయేలు లో నశియించిన గొర్రెల యొద్దకు వెళ్లి : లూకా 19:10** **నశించినదానిని వెదకి రక్షించుటకు** మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను.

h. **క్రీస్తు నామమెరుగని చోట్లను : రోమా 15:21** వ్రాయబడిన ప్రకారము **క్రీస్తు నామమెరుగని చోట్లను సువార్తను ప్రకటింపవలెనని** మిక్కిలి ఆశగలవాడనై యుండి ఆలాగున ప్రకటించితిని.

i. **సర్వ లోకంలో : మార్కు 16:15** మరియుమీరు **సర్వలోకమునకు వెళ్లి** సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. **ఏ వార్త ? యెహోవా రాజ్యము చేయుచున్నారు. లోకము కదలకుండ స్థిరపరచబడి యున్నది. న్యాయమును బట్టి ఆయన జనములను పరిపాలన చేయును.**

**ముగింపు:**

**యేసు క్రీస్తు వారికి 12 సం,, వయస్సు ఉన్నప్పుడే యెరూషలేము మందిరములో బోధకుల మధ్య కూర్చుండి, వారి మాటలను ఆలకించుచు వారిని ప్రశ్నలడుగుట చూచి ఆశ్చర్యపడి, మరియ యేసుతో- కుమారుడా..! ఎందుకీలాగు చేసితివి? అన్నప్పుడు యేసు – మీరేల నన్ను వెదకుచుంటిరి? నేను నా తండ్రి పనుల మీద ఉండవలెనని మీరెరుగరా? అని వారితో చెప్పెను. అంటే పిల్లలు చిన్నతనం నుంచే తండ్రి పనిలో ఉండాలన్నది యేసుక్రీస్తు వారి చిత్తము. దేవుని మందిరములో పిల్లలు, పెద్దలు చేయడానికి చాలా పనులున్నాయి. మరి ఎంత మంది తల్లిదండ్రులు వారి పిల్లలను దేవుని మందిరములో తండ్రి పనుల మీద ఉంచడానికి ఆశ పడుచున్నారు? అలాంటి ఆశ కలిగిన వారు తాము చేస్తూ, తమ పిల్లలకు దేవుని పని నేర్పిస్తారు. అలాంటి బిడ్డలకు దేవుడు జ్ఞానము, బలము, ఆరోగ్యము, ఐశ్వర్యము దయచేయును గాక.**

**ఈ lent లో దేవుడు Bible Complete గా చదవడానికి, అలాగే 96 వ కీర్తనలో నేర్చుకున్న 9 శ్రేష్టమైన పనులు చేయడానికి పరిశుద్ధాత్మ దేవుడు మనందరికి సహాయము దయచేయును గాక. ఆమెన్! ఆమెన్!ఆమెన్!**